క్లుప్తంగా

మానవ అక్రమ రవాణా నియంత్రణపై అవగాహన

నేలకొండపల్లి: మానవ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ రత్నకుమారి అన్నారు. మండలంలోని చెన్నారంలో స్కోప్ ఆర్డి మై చాయిసెస్ ఫౌండేషన్, పోలీస్ మానవ అక్రమ రవాణా విభాగం ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించగా.. ఆమె మాట్లాడారు. అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే తక్షణమే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కో–ఆర్డినేటర్ సుజాత, సూపర్‌వైజర్ లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ఖమ్మంరూరల్: మండలంలోని కాచిరాజుగూడెం శివారు రేగులతండా పొలాల్లో సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయస్వామి వెలిశారంటూ గ్రామస్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. గత రెండేళ్ల క్రితం గ్రామానికి చెందిన ఓ మహిళకు ఆమె కలలో వచ్చినట్లుగానే స్వాములు వెలియడంతో గ్రామపెద్దలు పురోహితులను సంప్రదించి అక్కడ వెలిసిన విగ్రహాన్ని గ్రామంలోకి తీసుకొచ్చి ప్రతేక పూజలు చేశారు. త్వరలోనే ఆ విగ్రహాలకు ఆలయం నిర్మించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

నియామకం


పంజా మాలతి

ఖమ్మంగాంధీచౌక్: గోల్డెన్ స్టార్ అవార్డ్స్ ఫోరం రాష్ట్ర కో–ఆర్డినేటర్‌గా ఖమ్మంకు చెందిన వీఎంఎన్ కల్చరల్ ఆర్గనేజేషన్ ఫౌండర్ పంజా మాలతిని నియమిస్తూ సంస్థ సౌత్ ఇండియా కో–ఆర్డినేటర్ సయ్యద్ బాజీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ.. కళారంగంలో నిష్ణాతులైన వారికి ప్రతిభ ఆధారంగా అవార్డులకు ఎంపిక చేసి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామన్నారు.

దరఖాస్తు చేసుకోండి

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యూఆర్‌ఎస్)లో నైట్ వాచ్‌మెన్ పోస్టుకు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు యూఆర్‌ఎస్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఖమ్మం అర్బన్ ఎంఈఓ శైలజ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై 25 నుంచి 45 ఏళ్ల పురుషులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగేవెలుగుమట్లలోని కేజీబీవీలో హెడ్ కుక్ పోస్టుకు 18 నుంచి 45 ఏళ్ల మహిళలు 12 నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చెక్కుల పంపిణీ


చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో నాయకులు

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు శుక్రవారం పంపిణీ చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అన్నివిధాలా ఆదరించాలన్నారు. తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఆలస్యం మధుసూదన్‌రావు, అల్లం రవి, మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణలతో పాటు నాగరాజు, నరేష్, పృథ్వి, విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	తమ్ముడు
వినోద	జురాసిక్ వరల్డ్
సాయిరాం	ఓం భామ అయ్యో రామ
ఆదిత్య	సూపర్ మ్యాన్
శ్రీనివాస	కుబేర

– ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	38	బచ్చలికూర	4
వంకాయ	36		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	70		20
కాకర	66	చుక్కకూర	3
బీట్‌రూట్	36		20
బీర	50	తోటకూర	4
దొండ	34		20
పొట్లకాయ	46	గోంగూర	4
చిక్కుడు	70		20
గోరుచిక్కుడు	56	మెంతికూర	3
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		30
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	86	–ఖమ్మం వ్యవసాయం	

చిన్నారులకు స్వర్గధామం..


రస్తోగినగర్ పాఠశాలలో కొనసాగుతున్న ప్రహరీ నిర్మాణ పనులు


పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఆట వస్తువులు

రస్తోగినగర్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం..
- ఒకప్పుడు మురుగు నిల్వలు
- ఇప్పుడు మోడల్ అంగన్‌వాడీగా రూపకల్పన
- రూ.36 లక్షలతో అభివృద్ధి పనులు


అభివృద్ధి పనుల వివరాలు ఆరా తీస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య, పక్కన కార్పొరేటర్ కోటి (ఫైల్)

ఖమ్మం అర్బన్: ఒకప్పుడు రస్తోగినగర్ ప్రభుత్వ పాఠశాల అంటే దోమల బెడద, మురుగు వాసన, పిచ్చిమొక్కలతో దర్శనమిచ్చేది. 6వ డివిజన్ పరిధిలో ఉన్న ఈ ప్రాథమిక పాఠశాలతో పాటు అందులోనే కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం కూడా అలాగే ఉండేది. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులకే కాక అంగన్‌వాడీకి వచ్చే చిన్నారులూ అవస్థలు పడేవారు. కాని ఇప్పుడు ఆ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం మోడల్‌గా మారుతోంది.

అభివృద్ధి దిశగా..

గతంలో పాఠశాల ఆవరణ బయట చుట్టూ మురుగు నీటితో నిండి ఉండేది. చుట్టూ కంపచెట్లు, దోమలు, పందుల సంచారం వల్ల విద్యార్థులు నానా ఇబ్బందులు పడేవారు. టాయిలెట్లు కూడా సరిగా లేకపోవేవి. పిల్లలు నేలమీదే కూర్చునే పరిస్థితి. వీటన్నింటికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ప్రస్తుతం సుమారు రూ.23 లక్షల వ్యయంతో కాంపౌండ్ నిర్మాణం, డ్రెయిన్లు, క్లీన్ వాటర్ ఫ్లో వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. అంతేకాక పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ భవనాన్ని రూ.8.50లక్షలతో మోడల్ అంగన్‌వాడీగా అభివృద్ధి చేస్తున్నారు. మరో రూ.5 లక్షలతో పిల్లల కోసం ఆట వస్తువులు, ఉయ్యాలలు, జారుడుబల్లాలు, గేమ్ కిట్లు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఆరోగ్యాన్ని పెంపొందించే వేదికగా..

పాఠశాల ఆవరణాన్ని రంగురంగుల వాతావరణంగా మార్చేందుకు చిన్నారుల్లో ఆసక్తి పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచడం, పచ్చదనం కోసం మొక్కలు నాటించడం వంటి పనులు నేర్పించడం చేస్తున్నారు. ఇప్పటికి టాయిలెట్ల నిర్మాణం పూర్తికాగా.. గేటు వేసి పాఠశాలకు భద్రత కల్పించారు. ఇప్పుడిది విద్యార్థులకు భయాన్ని తొలగించే, ఆరోగ్యాన్ని పెంపొందించే వేదికగా మారనుంది.

బాగుపడుతున్నాయి..

రస్తోగినగర్ ప్రభుత్వ పాఠశాల గతంలో చాలా అధ్వాన్నంగా ఉండేది. ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాఠశాల చుట్టూ నిర్మించిన కాంపౌండ్ నిర్మాణంతో పరిసరాలను బాగు పడ్డాయి. మురుగు సమస్య, కంపచెట్ల సమస్య తీరుతుంది. మోడల్ అంగన్‌వాడీగా తీర్చిదిద్ది పిల్లలు బడికి వచ్చేలా తయారు చేయడం శుభపరిణామం.

– నాగండ్ల కోటి, కార్పొరేటర్

పునరావాస కేంద్రాల పరిశీలన


ఫంక్షన్‌హాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఖమ్మంరూరల్: వర్షాకాలంలో రాబోయే వరదల సమయాన ప్రజలకు పునరావాసం కల్పించడానికి ముందస్తు ప్రణాళికలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి కొత్తూరులోని టీసీవీ రెడ్డి ఫంక్షన్‌హాల్, రాంలీల ఫంక్షన్‌హాల్, వెంకటగిరిలోని జీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లను మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ పి.రాంప్రసాద్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాల్లో వరదల సమయాన ఎంతమందిని సురక్షితంగా ఉంచొచ్చని, అందుకు కావల్సిన ఏర్పాట్లు గురించి పరిశీలన చేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. విపత్తులను ఎదుర్కొనేలా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేలా జాగ్రత్తలు తీసుకోనున్నామని పేర్కొన్నారు.

282 జీఓను తక్షణమే రద్దు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకొచ్చిన జీఓ నంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం లెనిన్‌నగర్ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ సుభహాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారీ పనిదినాలను10 గంటలకు పెంచడం అత్యంత దుర్మార్గమన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వెంకన్న, జిల్లా నాయకులు గౌని మోహన్‌రావు, బోడా నాగేశ్వరరావు, గుగులోత్ పటేల్, మాధవరావు, దాట్ల వీరస్వామి, పోకల వెంకన్న, సందీప్, భాను, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ అంతరాయం

నేలకొండపల్లి/ఖమ్మంగాంధీచౌక్: నేలకొండపల్లి మండలంలోని కొత్తకొత్తూరు సబ్ స్టేషన్‌లో మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలిగింపు కారణంగా నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ కె.రామారావు పేర్కొన్నారు. దీంతో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం, పాత కొత్తూరు, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కోరట్లగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే ఖమ్మం నగరంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు కవిరాజ్‌నగర్, వీడీవోస్ కాలనీ, విజయనగర్ కాలనీ, వేణుగోపాల్‌నగర్, బ్యాంకు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏఏఈ జి.వెంకన్న తెలిపారు. అదేవిధంగా నగరంలోని బుర్హాన్‌పురం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు మామిళ్లగూడెం, బుర్హాన్‌పురం, వైరారోడ్, ఎన్‌ఎస్‌టీ రోడ్, నెహ్రూనగర్, బాలాజీనగర్‌లలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏఏఈ బి.రవికుమార్ తెలిపారు.

రేపు ఐజేయూ నగర మహాసభ

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) యూనియన్ ఖమ్మం నగర మహాసభ ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు నగర అధ్యక్ష, కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని జెడ్పీ హాల్‌లో జరిగే సభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ హాజరవుతారని పేర్కొన్నారు.

రేపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఉమ్మడి ఖమ్మం జిల్లా పెరిక కుల విద్యార్థిని, విద్యార్థులకు టెన్త్, ఇంటర్, ఐఐటీల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నేడు(శనివారం) ప్రోత్సాహక ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గజ్జవెల్లి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు బందు సూర్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడగా..ప్రోత్సాహకాలను ఖమ్మం వర్తక సంఘ భవనంలో అందించనున్నట్లు తెలిపారు.జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ముత్తినేని రత్నాకర్, జిల్లా కోశాధికారి పత్తిపాక వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షుడు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి అప్పారావు, కోశాధికారి ఆర్తి గోవిందరావు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆందోళన..

ఖమ్మంమయూరిసెంటర్: రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 14న ఖమ్మం కలెక్టరేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాలేరు వద్ద యూటీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వినియోగించుకోండి

ఈఎల్ఐ పథకాన్ని..

ఖమ్మం సహకారనగర్: ఉద్యోగులు ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహక పథకం(ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్)ను వినియోగించుకోవాలని వరంగల్ రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వై.డీ.శ్రీనివాస్, డీసీసీ బ్యాంక్ సీఈఓ ఆదిత్య, జీఎం వి.వసంతరావులు అన్నారు. శుక్రవారం నగరంలోని వర్తక సంఘం భవనం, డీసీసీ బ్యాంక్ వద్ద వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.సునీల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలను..

కామేపల్లి: రైతుల పండించే పంటలకు ప్రభుత్వం అందించే రాయితీలను వినియోగించుకోవాలని తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాత లింగాల రైతువేదికలో నిర్వహించిన రైతుసదస్సులో ఆయన మాట్లాడారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో పాటుగా మల్బరీ సాగుతో రైతులు నిరంతరం ఆదాయం పొందొచ్చని పట్టు పరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్ ఇండియా అందించిన మట్టి నమూనా కిట్లను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించారు. ఏఓ తారాదేవి, ఉద్యాన అధికారి ఆకుల వేణు, యశోద, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ నిష్ఠాశర్మ

ఖమ్మంక్రైం: విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా శుక్రవారం శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించగా స్కూల్ చైర్‌పర్సన్ నిష్ఠాశర్మ శుక్వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు స్వర్ణకుమారి, రాజశేఖర్‌గౌడ్, పరుచూరి వెంకటేశ్వరరావు, సీతారాం, శ్రీధర్‌గౌడ్, భార్గవ్, నాగేశ్వరరావు, సోహైల్, వేణు మాధవరావులు విద్యార్థులకు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. ఏఆర్ ఏసీపీలు సుశీల్‌సింగ్, నర్సయ్య, ఆర్ఐ కారమరాజు,ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

వసతి గృహంలో..

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం వసతి గృహంలో వైద్యాధికారులు శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించి ఈ సీజనల్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు గీత, సిబ్బంది రమేష్‌బాబు, బేబిరాణి, అశోక్, విజయనిర్మల పాల్గొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


కామేపల్లి: కేక్ కట్ చేస్తున్న బీసీ నాయకులు

కామేపల్లి/ఖమ్మంమామిళ్లగూడెం/నేలకొండపల్లి /ఖమ్మంమయూరిసెంటర్: స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదంపై కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల ఫ్లెక్సీలకు కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్లా మల్లయ్య అధ్యక్షతన పాలాభిషేకం చేసి కేక్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యనారాయణ, దేవండ్ల రామకృష్ణ, బండి నరసింహారావు, బొడ్డు లక్ష్మీనారాయణ, గుడివాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 32 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్, నాయకులు బట్టు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నేలకొండపల్లిలో జరిగిన సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీ సంఘం నాయకులు మేకల వెంకటేశ్వర్లు, బోయిన వేణు, గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చిరస్థాయిలో నిలిచిపోతుందని రాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించండి

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు విన్నవించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల, రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే నంబర్లలో 23.02 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం కేబినెట్‌లో తీర్మానించిందన్నారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. ఈమేరకు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిలకు వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమాల్లో యూనియన్ల నాయకులు వనం వెంకటేశ్వర్లు, చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వరరావు, కనకం సైదులు, వెంకట్రావు పాపారావు, జగదీష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగించొద్దు


అవగాహన కల్పిస్తున్న కేఎంసీ అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించడం పర్యావరణానికి హానికరమని కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా నగరంలోని కూరగాయల మార్కెట్, లకారం ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డ్రైడేను పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ ఎం.సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు పాల్గొన్నారు.

రక్తదానం..


శిబిరంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదే ఆస్పత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు కాల్వొడ్డులో అన్నదానం చేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు కేక్ కట్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయప్రతాప్, ఈవీ రమేష్,, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో ప్రపంచ జనాభా దినోత్సవం


సుబ్లేడులో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

తిరుమలాయపాలెం: మండలంలోని తిరుమలాయపాలెం సీహెచ్‌సీ, సుబ్లేడ్ పీహెచ్‌సీలల్లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు కృపా ఉషశ్రీ, వసుంధర మాట్లాడుతూ.. మహిళలకు గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించి, ప్రసూతి సమయాన తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహార ప్రాముఖ్యతపై వివరించారు. అలాగే మండలంలోని కాకరవాయిలో సుబ్లేడు పీహెచ్‌సీ ఆధ్వర్యాన పీఎం టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రామస్తులకు టీబీ లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, చికిత్స విధానాలపై వివరించారు. మెడికల్ ఆఫీసర్ వసుంధర, డాక్టర్ నిరీష, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, ఉపేందర్, శివ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ ఫుట్‌బాల్ టోర్నీలో రజత పతకం


శ్రీనును సన్మానిస్తున్న స్థానికులు

ఖమ్మం స్పోర్ట్స్: దక్షిణ భారతస్థాయి పారా షార్ట్ ఫుట్‌బాల్ టోర్నీల్లో ఖమ్మంకు చెందిన బత్తుల శ్రీనుకు రజత పతకం దక్కింది. ఏపీలోని తిరుపతిలో జరిగిన టోర్నీలో ఆయన తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించాడు. దివ్యాంగుడైనా క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో టోర్నీల్లో పాల్గొంటూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాడు. ఈ సందర్భంగా శ్రీనును శుక్రవారం ఖమ్మం బుర్హాన్‌పురలోని కనకదుర్గ కాలనీవాసులు సన్మానించారు. ఈకార్యక్రమంలో దేవల వీరబాబు, చల్లగాంధీ, కృష్ణమూర్తి, నర్సయ్య, వెంకన్న, ఎల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం


ఇంటి శంకుస్థాపనలో పాల్గొన్న అధికారులు, నాయకులు, లబ్ధిదారులు

రఘునాథపాలెం: రఘునాథపాలెంలో పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి అనురాధ, సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం పాల్గొని మాట్లాడారు. నిర్మాణం త్వరగా చేపడితే దశల వారీగా బిల్లులు మంజూరవుతాయని తెలిపారు. ఖమ్మం మార్కెట్ డైరెక్టర్ రెంటల ప్రసాద్‌తో పాటు బోయిన వెంకటనర్సయ్య, పి.ఉపేందర్, చల్ల లక్ష్మయ్య, బాదవత్ చందర్, తమిశెట్టి నర్సింహారావు, నరేందర్, బోడా సురేష్, నాగేశ్వరరావు, సాయి సుమంత్, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వన మహోత్సవం

వన మహోత్సవ వేడుకలను పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రహదారుల వెంట, ఖాళీ మైదానాల్లో మొక్కలు నాటారు. అవగాహన ర్యాలీలను ఉల్లాసంగా నిర్వహించారు. పలు చోట్ల మొక్కలు పంపిణీ చేసి వీటి ఆవశ్యకతను వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంఅర్బన్: 14వ డివిజన్ గొల్లగూడెంలో మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

అటెన్షన్ ప్లీజ్



పచ్చదనానికి తూట్లు..


మమత రోడ్డులో నరికిన చెట్లు

నగరంలోని లకారం ట్యాంక్‌బండ్ సమీపాన పెరిగిన చెట్లను కొందరు నిర్లక్ష్యంగా కొట్టేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు 11, 12వ డివిజన్ కార్పొరేటర్ల ప్రత్యేక చొరవతో మమత రోడ్, ఖమ్మం- వైరా మెయిన్ రోడ్డులో టెర్మినై, పొగడ వంటి వృక్షాలను గత నాలుగేళ్ల క్రితం నాటించారు. అవి ఇప్పుడు ఏపుగా పెరిగాయి. కానీ కొందరు షాపు యజమానులు తమ షాపుకు అడ్డుగా ఉన్నాయని కొట్టేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇనకైనా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

– ఖమ్మంఅర్బన్